# గుడ్ బై

శ్రీమతి సరస్వతి

మూలగా, సందులోవుంది, మంత్రసాని మేరీషాపు. దగ్గఱ దగ్గఱ 50 సంవత్సరాలుంటాయి. చాలా సంవత్సరాలు గవర్న మెంటు ఆసుత్రులలో మంత్రసానిగా వుంది. అక్కడనుంచి మానేసి, చిన్న షాపు పెట్టుకుని మందులు అమ్ముతూవుండేది.

సందెచీకట్లు అలుముకుంటున్నాయి. కారువచ్చి, మేరీ వాకిటి ముందర ఆగింది. ఎవరో గొప్ప యింటి యిల్లాలు లావుంది. కారులోంచి దిగి లోపలకి వెళ్లింది జంకుతూ.

మేరీ ఆమెను నఖశిఖ పర్యంతం పరీక్షిస్తూ అడిగింది.

'నా సహాయం యేదయినా కావలసి వచ్చావా అమ్మా?'

అవును. నాకు నల్లమందు కావాలి అంది రాధ. నెమ్మదిగా, అతి ప్రయత్నంమీద.

నల్లమందా! అంది ఆశ్చర్యంగా. ‌మేం యిక్కడ నల్లమందు అమ్మం.. నీకది కావాలంటే, వేరే దుకాణాలుంటాయ్. అక్కడికి వెళ్లాలి. ఇక్కడ విషసంబంధమైన మందు లేవీ దొఱకవు.

అక్కడ వాళ్లు, నాకు నల్లమందు అమ్మరని నీకు తెలుసు.

అమ్మకేం, డాక్టర్సు సంతకం వుంటే సరి.

చూడూ; ఎందుకీ నటనంతాను అంది రాధ విసుగ్గా. ఇక్కడ అది రహస్యంగా నువ్వు అమ్ముతావని నాకు తెలుసును. ఇదిగో, యీ పేరు చూడు. ఈ విడ చెప్పింది. యిక్కడ దొరుకు తుందని, అని ఓ విజిటింగ్ కార్డు చూపెట్టింది.

ఆ కార్డు చూడగానే మేరీ ముఖం మారిపోయింది. ఓహో ఆవిడ పంపారా? క్షమించాలి, యింత సేపూ నీతో అల్లా మాట్లాడినందుకు. ఇల్లాటి వ్యవహారాలలో చాలా చిక్కులుంటాయి. తెలిసిన వారయితే పరవాలేదు. రండి పైకి వెడదాం.

ఇద్దరూ కలిసి మేడమీద ఒక గదిలోని వెళ్లారు. అక్కడ పైకి తెలియకండా, గోడలో అమర్చబడిన బీరువా తెరచి అందులోంచి తీసింది నల్లమందు.

ఎంత కావాలి?

50 గ్రైన్సు.

అబ్బా! అంత కావాలా? ఊ. యిదిగో రాధ రెండు నోట్లు తీసి చేతిలో పెట్టింది.

ఇక్కడ కొంచెం తీసుకోనా? నిన్నటినుంచి బొత్తిగా లేదు, అని ప్రాధేయంగా అడిగింది రాధ.

ఓ, తప్పకండాను, మీ దగ్గఱ సిరింజి (syringe) వుందా? ఇల్లా యివ్వండి ఎంత dose తీసుకుంటారు?

తడబడుతూ, వినీ వినబడకండా చెప్పింది రాధ.

అమ్మో! అంత పెద్ద డోసా? చాలా యెక్కువ ప్రమాదంకాదూ? నేనా బాధ్యతంతా వహించ లేను. మీరు యింటికి వెళ్లి తీసికోవలసిందే.

రాధ యెంతో బతిమాలింది. అంతే కాకుండా యింకో నోటుకూడా తీసి చేతిలో పెట్టింది.

ధన మూలమిదం జగత్ అన్నారు పెద్దలు. మేరీ మరి మాట్లాడకండా ఒప్పుకుంది. పైగా తనే చేసింది ఆ యింజక్షన్.

## కథానిక

పూర్తిగా ఆ సూదిలో నల్లమందు అయీ అవకండా రాధ, పిచ్చి కేకపెట్టి, వళ్లు తెలియకుండా పడిపోయింది.

# గుడ్ బై

ఇంక యిల్లాంటి వేంచెయ్యకు. ఇప్పుడు కాసేపు పడుకో, నేను మళ్లీ వస్తాను.

అల్లాగే...రామం...నిన్ను చూశాక మళ్లీ యీ జీవితం మీద ఆశ కలుగుతోంది. బతకాలనివుంది. బతుకుతానా ?

అంతలో యేదో ఆలోచన తట్టింది. రామం అంది.

ఊఁ...అంటూ లేచి నుంచున్నాడు.

నీకు పెళ్లయిందా ?

ఆ...ఆరేళ్లయింది.

చాలా సేపు యిద్దఱు మాట్లాడ లేదు. సంతోషంగా వుంటున్నావా ?

ఊఁ...మా ఆవిడ చాలామంచిది రాధా! మాకు యిద్దఱు పిల్లలు—ముద్దుగాని.

రాధ చెయ్యి అందించి "రామం గుడ్ బై" అంది.

Good-bye యేమిటి, మళ్లీ అరగంటలో వస్తాను. అంటూ కిందికి వెళ్లి, మేరీతో యేదో చెప్పి వెళ్లిపోయాడు.

పెళ్లయింది...పెళ్లయింది...నే నింక యే ఆశతో బతకాలి. ఇక యీ దుఃఖ జీవితానికి అంతంలేదూ? అనుకుంది.

నెమ్మదిగా లేచి, ఆ బీరువా తెరిచి, సూది పట్టినంత సల్లమందు నింపి, వణుకుతున్న చేతులతో పూర్తిగా inject చేసుకుంది. రెండు నిముషాలు వళ్లు తెలియని బాధపడి యీ ప్రపంచానికే గుడ్ బై చెప్పేసింది.


# కేశ్ రిన్

## హేర్ టానిక్ వాడితే

అందం ! అందం !! ఆనందం !!!

## అందముంటేనే ఆనందం

నల్లగా, అందంగా, దుబ్బులా పెరిగే తలవెంట్రుకలను బన్మాముడివేసి, అర్ధ చంద్రాకారంగా రంగు రంగుల పువ్వులు దానిమీద ధరించే స్త్రీ ఎంతో ఆనందాన్ని అనుభవిస్తుంది. ఆ సౌందర్యముచూచి ముగ్ధులుకానివా రుంటారా ! ఇంత ఆనందము ఇస్తూ కేశములు దిటవుగా, దుబ్బులా పెరుగనిచ్చేది కేశ్ రిన్ హేర్ టానిక్ ఒక్కటే.

వెల సీసా 0-12-0 పోస్టేజి ప్రత్యేకము.



"......కేశ్ రిన్ వాడిన తరువాత నా శిరోజాభివృద్ధి అవడమే కాకుండా మెదడుకి మంచి చలువ చేస్తోంది......"

కె. మాలతి

విక్టోరియా డిపో, (A) నార్తు మాడా స్ట్రీట్, మైలాపూరు, మద్రాసు.